మ్యుటేషన్లు అప్రూవల్ చేయకపోతే షోకాజ్ నోటీస్

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: మ్యుటేషన్లు తహశీల్దార్లు అప్రూవల్ చేయకపోతే షోకాజ్ నోటీస్ జారీ చేస్తామని కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆయన కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మ్యుటేషన్ల ప్రక్రియలో వెనుకబడి ఉన్నామన్నారు. రోజుకు నాలుగైదు ఉంటాయని రెవెన్యూ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు నాటికి రీ సర్వే లక్ష్యాలను అధిగమించాలని స్పష్టం చేశారు. భూముల రీ సర్వేపై మండల సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈనెలాఖరు నాటికి జిల్లాలో 150 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్ధేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, తహశీల్దారులు, సర్వే ఇన్‌స్పెక్టరు కె.దేవేంద్రుడు మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆడారి తులసీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖ డైయిరీ వైస్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ తండ్రి ప్రజాబంధు ఆడారి తులసిరావు పెద్దకర్మ పురస్కరించుకొని బుధవారం పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని ఏడు వార్డుల్లో సంతాపం, అన్న సమాధాన కార్యక్రమాలను ఏటీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసీపీ వార్డ్ కార్పొరేటర్‌లు, నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ డెయిరీ రంగంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు ఆడారి అని కొనియాడారు. రైతులు పాలిట దైవంగా, నిత్య కృషీవలునిగా, విద్యాదాతగా, ఆరోగ్యదాతగా ఆయన నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని మద్ది బీసీసీ నందు పాల కేంద్రం సిబ్బంది ఆడారి తులసీరావుకు సంతాప సభ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మద్ది సర్పంచ్ బుగత సత్యనారాయణ హాజరై ఆడారి తులసీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యలమంచిలిలో నిర్వహించిన సంతాప సభకు బస్సుల్లో బయలుదేరి వెళ్లారు.

పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - చోడవరం/అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ వ్రాత పరీక్ష జరుగుతుందన్నారు. అనకాపల్లి 11, చోడవరం 5, మునగపాక 2, అచ్యుతాపురం 2, మాకవరపాలెం 1 సెంటర్‌లలో 9,897 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థుల సౌలభ్యం కొరకు అనకాపల్లి, చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో హెల్ప్ డెస్క్ నిర్వహించబడతాయని అన్నారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఏ , బి బ్లాకులు, దాడి వీరు నాయుడు డిగ్రీ కాలేజ్, డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కాలేజ్ , హై స్కూలు, సంయుక్త డిగ్రీ కాలేజ్, సర్వేపల్లి రాధాకృష్ణ జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, కె.ఎస్.ఆర్.ఎం సిటీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీ కన్య జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలుగా ఉంటాయని తెలిపారు. చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 సెంటర్లలో ఉషోదయ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, శ్రీ సాయి ప్రకాష్ డిగ్రీ కాలేజ్, శ్రీ షిరిడి సాయి శ్రీనివాస్ డిగ్రీ కాలేజ్, విద్యార్థి డిగ్రీ కాలేజ్‌లలో పరీక్షలు జరుగుతాయన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - ఆనందపురం: కేవీపీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన మోగా టోర్నమెంట్‌లో ఫైనల్ విన్నర్స్‌గా పాలవలస, రన్నర్స్‌గా లోడగల వానిపాలెం టీంలు గెలుపొం దాయి. ఇందులో సుమారు 50 టీమ్‌లు పాల్గొన్నాయి. వీరికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల ఉపాధ్యక్షులు బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, సర్పంచ్ వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, మాజీ సర్పంచ్ బోయి రమణ, మాజీ ఎంపీటీసీ సూరిబాబు, పాలవలస ఎంపీటీసీ రౌతు శ్యామల వెంకటరావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ రౌతు శ్రీను, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకటరావు, ఉప సర్పంచ్ బొట్ట శ్రీను, వార్డ్ మెంబర్ పైడిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ పిల్లి రెడ్డి, వెంకటేష్ శివ, రాజేష్, పాపారావు, రామారావు, అప్పలగురువులు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హుకుంపేట: రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్లు ను డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లీలాప్రసాద్ సిబ్బందితో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 18వ తేది నుంచి 24వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని డీటీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ వాసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మన్య ప్రాంత అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - అనంతగిరి: మన్య ప్రాంత అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని ఎగువశోభ గ్రామ సచివాలయం పరిధిలోని బిసుపురం, పులుగుడా, సరసపోదోర్, కమలాపురం, జమిగూడా, ఎగువశోభ, దిగువశోభ, పోర్నపోదోర్, ఘాటు గూడ గ్రామాల్లో గడప-గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 332 గడపలను సందర్శించి పథకాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎగువశోభ గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్ర సింహాద్రి, ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల వైసీపీ అధ్యక్షులు శెట్టి ఆనందరావు, ఎంపీడీఓ శ్రీ హర్షిత్, గ్రామ సచివాలయ కార్యదర్శులు రామస్వామి, రమేష్, గ్రామ సచివాలయం కన్వీనర్ కొర్ర రతనలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని దెబ్బపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన శ్రీనాదు సత్తిబాబు కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం కింద పదివేల రూపాయలు తక్షణసాయం పీఏసీఎస్ అధ్యక్షులు నందవరపు రమణబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ కూరచా జయమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయప్రకాష్‌రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అప్పారావుకు ఎంవీఆర్ పరామర్శ

విశాలాంధ్ర - కశింకోట: సీనియర్ పాత్రికేయులు ఆళ్ల వెంకట అప్పారావు మాతృమూర్తి ఆళ్ల లక్ష్మి శుక్రవారం స్వర్గస్తురాలయ్యారు. ఈ సందర్భంగా బుధవారం అనకాపల్లికి చెందిన ప్రముఖ వాణిజ్య వేత్త ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు ఆళ్ల వెంకట అప్పారావు, ఆయన కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో కలుసుకొని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంవీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

జీవీఎంసీ అధికారులతో అవంతి సమీక్ష

విశాలాంధ్ర - పీఎం పాలెం: భీమిలి, మధురవాడ జోన్ ఇంజినీరింగ్ విభాగంకి సంబంధించి అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. జనరల్ వర్క్స్, సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, తాగునీటి ఇక్కట్లు లేకుండా చర్యలు తీసుకోవా లన్నారు. 4వ వార్డు మధురవాడకి ఏలేరు కాలువ నీరు అందించాలని అన్నారు. గోస్తనీ నది పైపులైన్ పనులు మార్చి కల్లా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ (నీటి సరఫరా) జోనల్ కమీషనర్, అధికారులు, ఈఈలు, వార్డు కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - రావికమతం: ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని అనకాపల్లి క్లస్టర్ ఏపీడీ మణికుమార్ కోరారు. రావికమతం ఉపాధి హామీ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది మండల స్టాఫ్‌తో రివ్యూ నిర్వహించారు. మట్టి రోడ్లు, పంట కాలవలు, శ్మశానాల అభివృద్ధి, కాలువల పూడికతీత, బౌండరీ ట్రయించెస్, పండ్ల తోటలు పెంపకం పనులు చేపట్టాలని అన్నారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనికి వచ్చేటట్లు అవగాహన కల్పించాలని అన్నారు. విధి నిర్వ హణలో ఎటువంటి అలసత్వం వహించిన అటువంటి వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాశీ, ఈసీ కామేష్, టీఎలు వెంకట్, రమణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారానికి సాధ్య పడుతుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ న్యాయ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన 'జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఎండోమెంట్ లెక్చర్'లో భాగంగా ఆయన 'మ్యూజింగ్స్ ఆఫ్ మీడియేషన్' అంశంపై ప్రసంగించారు. మధ్యవర్తిత్వం వలన సమయం, ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఈ ప్రక్రియలో ఎవరూ నష్టపోవడం, లాభపడటం జరగదన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ న్యాయ కోవిదులను తయారు చేసిన అత్యున్నత విద్యా కేంద్రంగా ఏయూ న్యాయ కళాశాల నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు ప్రసంగించారు.

గౌరీ పరమేశ్వరుల మహోత్సవానికి భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - అనకాపల్లి: ఉత్తరాంధ్రలోని పేరుగాంచిన శ్రీ వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొద్దపు ప్రసాద్, కార్యదర్శి యడ్ల గోవింద, ఉపాధ్యక్షులు రౌతు సతీష్, దోమ రౌతు రవి శంకర్, సహాయ కార్యదర్శులు మద్దాల చిరంజీవి రమణ, కరణం గౌరీష, కోశాధికారి ఉమామహేశ్వరరావులు తెలిపారు. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా వలన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోలేకపోయామన్నారు. ఈ ఏడాది భారీ స్థాయిలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద డాన్స్ బేబీ డాన్స్, పూడిమడక రోడ్డు హాస్పిటల్ వద్ద ధమాకా డాన్స్ నైట్, జార్జి క్లబ్ వద్ద మనల్ని ఎవడ్రా ఆపేది డాన్స్ షో, శారద బ్రిడ్జి వద్ద డాన్స్ ఐకాన్ కార్యక్రమం, ఎన్టీఆర్ స్టేడియం వద్ద హేమంత్ డాన్స్ ఈవెంట్, మల్లవరపు వారి వీధి వద్ద పరవాడ కలపాక గ్రామం శ్యామల పార్టీ వారిచే రేలారే రేలారే, రాతి మేడ వద్ద ఆంధ్ర రాష్ట్రంలోనే అతిపెద్ద సంగీత విభావరి రోషన్ల ఆర్కెస్ట్రా, మున్సిపల్ ఆఫీస్ వద్ద రమేష్ ఆర్కెస్ట్రా, శారద బ్రిడ్జి వద్ద ఆలాపన ఆర్కెస్ట్రా, భవాని హోటల్ వద్ద ప్రేమ్ కుమార్ ఆర్ట్స్ మార్టూరు వారి సినీ నృత్య ప్రదర్శన, చిన్న నాలుగు రోజులు జంక్షన్ వద్ద బాలనాగమ్మ బుర్రకథ, పాత బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద కార్యక్రమం, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద న్యూ బాల్కమ్మ బుర్రకథ, వేపగుంట పవన్ ఆర్ట్స్ వారిచే లేడీస్ తీన్మార్, తాడేపల్లిగూడెం వారిచే కాంతారావు, తాడేపల్లిగూడెం మార్చే కేరళ డబ్బులు డాన్స్, విశాఖపట్నం జాలరి పేట వారిచే దాండియా డాన్స్, విజయనగరం వారిచే భయంకర పులి వేషాలు, తప్పేడుగులు పొడుగు కాళ్ల మనుషుల డాన్స్, కోయ వేషాలు, కోలాటం ఆటలు దాండియా డాన్స్ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో వీధి పెద్దలు మద్దాల కూర్మారావు, జనపరెడ్డి శ్రీరాములు, ముత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు తప్పక పాటించాలి

కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వాహనదారులు రహదారి భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా వారోత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాలు-2023లో భాగంగా రహదారి భద్రతా వారోత్సవాలు ఈ నెల 18వ తేది నుండి 24వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి విధి కావాలన్నారు. 18 ఏళ్లు దాటిన వారంతా చట్టపరంగా మోటార్ వెహికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి పోలిస్ శాఖ వారు చిన్న చిన్న శిక్షలు విధించడం ద్వారా మరోసారి తప్పు చేయకూడదనే భావన కలుగుతుందన్నారు. అనం తరం జిల్లా కలెక్టర్ జెండాను ఊపి హెల్మెట్ ర్యాలిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా అధికారి రాజారత్నం, డిసిపి సుమిత్ గరుడ్, ఉప రవాణా సిబ్బంది, ది ఎబిలిటీ పీపుల్ సంస్థ డైరెక్టర్ దిలీప్ పాత్రో, రోడ్డు భద్రత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాడు అనుమతి లేదు ఇప్పుడు ఎలా....?

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ చట్టం ప్రకారం ఇతర సంస్థల ప్రకటనలు కలిగిన దేనినీ ప్రముఖ దేవాలయాల్లో అనుమతించరు. 2008 వరకు ఈ దేవస్థానంలో ఈఓగా శంకర్ రెడ్డి విధులు నిర్వహించేవారు. అప్ప ట్లో నాటి నేటి ఓ ప్రముఖ వస్త్ర దుకాణం యజమాని ఈఓను అయ్యా ఘాట్ రోడ్ అంతటా విద్యుత్ స్థంభాలు వేసి విద్యుత్ దీపాలు విరాళంగా స్వామి వారికి ఇస్తామని అయితే ఆ విద్యుత్ స్థంభాలకు తమ సంస్థ యొక్క ప్రకటనలతో కలిగిన బోర్డ్‌లు పెట్టు కుంటామని అడుగగా విద్యుత్ స్థంభాలు వేసి విద్యుత్ దీపాలు విరాళంగా ఇవ్వండి కాని ప్రకటనలు కలిగిన బోర్డులకు అనుమతి ఇవ్వమన్నారు. అదేవిదంగా 2011లో అప్పటి ఈఓ దివంగత సి.ప్రేమ్ కుమార్‌కు హెచ్.పి.సి.ఎల్ సంస్థ వారు కొండ క్రింద ఉన్న స్వామివారి ఉద్యాన వనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, రెండేళ్ళు నిర్వహణ (మెయింట్ నెన్స్) చేస్తాము. కాకుంటే తమ సంస్థ యొక్క లోగోతో (ముద్ర)ను, సంస్థ పేరును పెయింటింగ్ వేయించు కుంటామని ఈఓను కోరగా అందుకు ఆయన ససేమిరా అన్నారు. కాని సింహాద్రి అప్పన్న దేవస్థాన పరిస్థితి ఇంచార్జ్ ఈఓ ఉండటంతో పెద్దదిక్కు లేని ఇల్లులా తయారైందని కొంత మంది సిబ్బంది, అధికా రులు, స్థానికులు, భక్తులు అంటున్నారు. ఇటీవల ఓ ఫైబర్ నెట్ సంస్థ బోర్డులు, బారికేడ్‌లు ఎలా అనుమతించారని ప్రముఖ వస్త్ర, బంగారు దుకాణాల వ్యాపారులు, చమురు సంస్థల అధికారులు, దేవ స్థానం అధికారులను అడుగుతుంటే తిరిగి సమాధానం చెప్పలేక మాట దాట వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

ప్రజా గర్జనతో కేంద్రానికి గుణపాఠం

పోరాట కమిటీ చైర్మన్ ఆదినారాయణ

విశాలాంధ్ర - గాజువాక: ప్రజా గర్జనతో కేంద్రానికి గుణపాఠం తప్పదని ఉక్కు పోరాట కమిటీ చైర్మెన్ డి.ఆదినారాయణ, కన్వీనర్ జె.అయోధ్యరామ్ హెచ్చరించారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 706వ రోజుకు చేరుకున్నాయి. అన్ని రాజకీయ పక్షాలతో కలిపి ఈ నెల 30న ఉక్కు నగరంలోని తృష్ణ మైదానంలో భారీ ఉక్కు ప్రజా గర్జనను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో కార్మిక నేతలు, ఉద్యోగులు డి.దేముడు, జి.ఆనంద్, డి.రమేష్, ఎంకేవీ రాజేశ్వరరావు, మోహన్ కుమార్, ఆర్.సూరిబాబు, ఎస్‌వీ నారాయణ, మహ్మద్, పెడిరెడ్ల దేముడు, కరు రమణ, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల జిరాయితీ భూమి ఆక్రమణకు ప్రయత్నం

విశాలాంధ్ర - కె.కోటపాడు: తమ పూర్వీకుల నుంచి దఖలు పడిన జిరాయితీ భూమిని గ్రామానికి చెందిన పెద్దమనుషులు రాజకీయ పలుకుబడితో ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని బాధిత రైతులు చల్లా ప్రసాద్, బండారు దేముళ్ళు, చల్లా నాయుడు, శ్రీను తదితర రైతులు లిఖిత పూర్వకంగా విలేకర్లకు తెలియజేసారు. మండలంలో కె.సంతపాలెం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 118, 126/7లో కోట్ల రూపాయలు విలువైన సుమారు 90 సెంట్లు జిరాయితీ భూమిని సంతపాలెం సర్పంచ్ భర్త చల్ల సింహాద్రి నాయుడు, చల్లా సత్తిబాబులు ఆక్రమణకు పాల్పడుతున్నారని బాధిత రైతులు విలేకరుల ముందు వాపోయారు. 1943వ సంవత్సరంలో రిజిష్టర్ వరంగా తాత ముత్తాతల నుండి మా సాగులో ఉన్న జిరాయితీ భూమిని బంజరి భూమిగా మార్పు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఈ భూమిని వదిలేయాలని లేదంటే పోలీసు కేసులు తప్పవని బెదిరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు, ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసామన్నారు. దీంతో ఈ ఇరువురు వ్యక్తులు తమతో ఘర్షణకు దిగుతున్నారని తెలిపారు. అధికారులు మాకు జరిగిన అన్యాయంపై న్యాయం చేస్తారని ఆశ ఉందని లేనట్లయితే తమకు ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. ఈ విషయమై డిప్యూటీ తహశీల్దార్ డి.రమేష్‌ను విలేకరులు వివరణ కోరగా రైతులు ఫిర్యాదు చేసారని భూమి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకారులు

మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: సముద్రం సమీపంలో ఉన్న పరిశ్రమలు, హేచరీల కారణంగా మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతు న్నారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని పాల్మాన్‌పేట పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పరిశ్రమలు, హేచరీలు విడుదల చేస్తున్న వ్యర్థాల కారణంగా మత్స్య సంపద నాశనమై మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఆయిల్ సబ్సిడీ 9 రూపాయల తప్ప ఇప్పటికీ పెరగలేదన్నారు. మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు, ఆర్టీసీ చార్జీలు, గ్యాస్, విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజలు బ్రతుకు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెద్దిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, యాళ్ళ వరహాలు బాబు, దేవవరపు రాజబాబు, బొంది కాశీ విశ్వనాథ్, చింతలపు ప్రదీప్, గారా కృష్ణ ప్రసాద్, పల్లా విలియం కేరి, బోడపాటి శ్రీను, వేములపూడి అప్పారావు, చొక్కా శ్రీను, చొక్కా కృష్ణ, గోసల రమణ, గరికిన తాతీలు, బాలకృష్ణ, చొక్కా కొండయ్య, గరికిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు



విశాలాంధ్ర - కొమ్మాది: ప్రతి ఒక్కరు సామాజిక స్ఫూర్తితో.. చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామమని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. బొట్టవానిపాలెం శివార్లలో కీ శే కొర్రాయి గోవింద్, కీ శే నమ్మి అప్పలరాజు జ్ఞాపకార్థం. బి.వి.పి.బొట్టవానిపాలెం ప్రీమియర్ లీగ్-2023 పోటీలు బుధవారం ఘనంగా ముగిసాయి. 5రోజులపాటు జరిగిన పోటీలలో స్థానిక 5 జట్లు పోటీ పడగా బీ.వీ.పీ.బుల్స్ విజేతగా నిలిచింది. బెస్ట్ బ్యాట్స్ మాన్ దాసరి రమణ, బెస్ట్ బౌలర్ పవన్ (డార్లింగ్), మాన్ ఆఫ్ ది మ్యాచ్ వంశీ అందుకున్నట్లు బి.వి.పి. ప్రీమియం లీగ్ నిర్వాహకులు మీడియాకు తెలియజేశారు. విజేతలకు 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు బహుమతులు అందించారు. ఈ కార్య క్రమంలో బొట్టవానిపాలెం గ్రామ పెద్దలు నమ్మి నరసింహులు, నమ్మి సూర్య అప్పారావు, నమ్మి శ్రీను, కొర్రాయి మంగరాజు, కొర్రాయి అప్పలస్వామి, కనకదుర్గ సప్లయర్స్ ఈవెంట్స్ కొర్రాయి సురేష్, నమ్మి రమణ, మేడబోయిన సూరిబాబు, ముగడరమణ (మానస), ఈగల రవి, నమ్మి నవ్యశ్రీ, బొట్టా రామసత్యం, కర్రీ వెంకట్ (గౌతమి), దాసరినాయుడు బాబు, దాసరి గోవింద్, ఇమ్మంది అప్పలరాజు, డాక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామంలో బుధవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల కాలంలో 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనా రాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రుత్తల వాసు, జెడ్పీటీసీ సత్యవేణి, నాయకులు భద్రాచలం పాల్గొన్నారు.

గీతంలో మొక్కలకు "జియోట్యాగ్"

విశాలాంధ్ర - మధురవాడ: గీతం అనగానే ఆకుపచ్చటి వనాలతో ప్రశాంతంగా కనిపించే హరిత ప్రాంగణం కళ్ళముందు మెదులు తుంది. దేశ, విదేశాల నుంచి ఎంపిక చేసి తీసుకువచ్చిన వివిధ రకాల మొక్కలు, పూల పొదల మధ్య నిత్యం తిరుగాడే విద్యార్థులకు ఆయా మొక్కల గూర్చి విశేషాలను తెలియజెప్పేందుకు గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా జరుగుతున్న జియోట్యాగింగ్ కార్యక్రమం బుధవారం పూర్తి అయింది. దాదాపు వందకు పైగా మొక్కలకు జియోట్యాగ్ చేసినట్లు ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ మోహన్ తెలిపారు. జియోట్యాగింగ్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేయడం పట్ల గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం అభినందించారు.

జీసీసీ బ్రాంచ్ మేనేజర్‌గా కొండబాబు

విశాలాంధ్ర - జి.మాడుగుల: జీసీసీ బ్రాంచ్ మేనేజర్‌గా కొండబాబు బాధ్యతలు స్వీకరించారు. జీకే వీధి జిసిసి బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసి బదిలీపై వచ్చారు. కాఫీ కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తానని అన్నారు.

పీసీసీ అధ్యక్షుడు గిడుగు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి: పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలు మండలంలోని చిన్న ముసిడి వాడలో బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు విన్నకోట రాము ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేశారు. రానున్న రోజుల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు ఆర్.ఆర్.నాయుడు, నాయకులు ముక్క రాము, శాంతిభూషణం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - భీమిలి: తాటితూరు గ్రామానికి చెందిన 1996-1997 సంవత్సరపు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యా యులు ఒకచోట కలుసుకున్నారు. ఉపాధ్యాయులతో వారి చిన్ననాటి జరిగిన సంగతులు, విశేషాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలరావు, విశ్వనాథ్, పైడినాయుడు, ఏలినరాణి, విద్యార్థులు గారి శ్రీను, రాజు, రమేష్, రామారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎన్ టీవీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో సీఎన్ టీవీ యూట్యూబ్ ఛానల్ చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ మండల అధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు అన్నారు. పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఆయన సీఎన్ టీవీకి చెందిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దారాలమ్మ అమ్మవారికి మంగళసూత్రాలు అందజేత

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం దారకొండ శ్రీ దారాలమ్మ అమ్మవారికి విజయనగరంకు చెందిన బొడ్డేటి పైడిరాజు, లక్ష్మీల కుమారుడు మొక్షిత్ పావుతులం బంగారు మంగళసూత్రాలు అందజేశారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - అరకులోయ: నందమూరి తారకరామారావు కారణ జన్ముడని పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను అరకులో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెట్టెలి దాసు బాబు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతి కోసం ఎన్టీఆర్ కృషి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో టీడీపీ అరకు మండల ప్రెసిడెంట్ శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపిపి అమ్మన్న, ఓనాది, మాజీ ఫైనాన్ డైరెక్టర్ బుర్జ లక్ష్మి, బొరి బొరి లక్ష్మి, నీరజ లక్ష్మీ కుమారి, కళ, సాయిరాం, శ్యామ్, ద్రౌపది, దాలెల సర్పంచ్ పాండురంగ స్వామి, చందు పాడి, నూకరత్నం, మినోతి, మాజీ ఎమ్మెల్యే భార్య ఇచ్చవతి పాల్గొన్నారు.

పెదగంట్యాడ: 75వ వార్డు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దోమ్మేటి పెరుమాళ్, జిల్లా నాయకులు శ్రీముసిరి శ్రీను, అండిబోయిన గురుమూర్తి, నామాల పెంటయ్య, పెద్దాద సోము నాయుడు, నంబరు పైడయ్య, మొల్లి శ్రీను, ఏళ్ళాజి బస అప్పల రెడ్డి, సాంబ పెంటయ్య రెడ్డి, పాము తాతారావు, బొంగు రాజు, అప్పల స్వామి, సోము నాయుడు, టేకేటి అప్పారావు, టేకేటి పెంటయ్య, ఉరుకుటి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



పరవాడ: ఎన్టీఆర్ జీవితం అందరికీ ఆదర్శమని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం పరవాడ, వెన్నెలపాలెం గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అట్టా సన్యాసప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, ఎంపీటీసీ ఒమ్మి వెంకట్రావు పాల్గొన్నారు. అలాగే 79వ వార్డు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశపాత్రుని పాలెంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు.



యస్.రాయవరం: మండలంలోని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కోనవానిపాలెం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో, యస్. రాయవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు కందుల వేంకటేశ్వరరావు, ఉప్పరాపల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు తమ్మపాల నాగేశ్వరరావులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లెల బుజ్జి, కోన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు

విశాలాంధ్ర - నాతవరం: గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా నాతవరం గ్రామంలో బుధవారం సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. రామాలయం నుంచి ఊరేగింపు ఆరంభమై గ్రామం పురవీధుల గుండా మేళతాలాలతో ఈ సారె ఊరేగింపు సాగింది. నోరూరించే వంటకాలతో మహిళలు చేపట్టిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

18వ వార్డులో కూల్చివేతలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 18వ వార్డు పరిధిలో ఎంవిపి కాలనీ సెక్టర్ 6 లో ఓ అపార్ట్మెంట్ పార్కింగ్ లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను జూన్ 3 ఏసీపీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం కూల్చివేతలు చేపట్టారు. ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, నిబంధన ఉల్లంగించి నిర్మిస్తే కూల్చివేతలు తప్పదని ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

కొట్లాట కేసులో ఆరుగురి అరెస్టు

విశాలాంధ్ర - మాకవరపాలెం: కొట్లాట కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. సోమవారం రాత్రి మండలంలోని జి.నగరంలో వాలీబాల్ ఆట సందర్భంగా రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటకు సంబంధించి 20 మందిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కర్రలతో దాడికి దిగిన ఒక వర్గానికి చెందిన ఆరుగురిని మంగళవారం అరెస్టు చేశామని ఎస్సై తెలిపారు.

గ్లెన్‌మార్క్ నుంచి సాకుబిట్రిల్ ప్లస్ వల్సార్టన్ టాబ్లెట్లు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (గ్లెన్‌మార్క్), ఇన్నోవేషన్-ఆధారిత, గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ, గుండె వైఫల్య చికిత్స కోసం భారతదేశంలో సాకుబిట్రిల్ ప్లస్ వల్సార్టన్ టాబ్లెట్‌లను మార్కెట్లోకి ప్రవేశ పెట్టింది. సాక్యూ వీ ట్రేడ్ మార్క్ బ్రాండ్ పేరుతో విక్రయించటం జరుగుతుందని గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, బిజినెస్ హెడ్ - ఇండియా ఫార్ములేషన్స్ అలోక్ మాలిక్ చెప్పారు. ఇది తప్పనిసరిగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం రోజుకు రెండుసార్లు తీసుకోవాలన్నారు.

పర్యాటకంలో పండుగ శోభ

విశాలాంధ్ర - దేవీపట్నం: గోదావరి నదీ సోయగాలు పాపికొండల వచ్చటి ప్రకృతి అందాలు పర్యాటక ప్రియులను కనువిందు చేస్తాయనటంలో అతిశయోక్తి కాదు. అంతటి అందాలను కనులారా వీక్షించటానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాక సుదూర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మూడు రోజుల్లో అత్యధికంగా 38 బోటులలో సుమారు 2500 మంది పాపికొండల పర్యాటకంకు తరలి వెళ్లారు.

సాంప్రదాయంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని 33 పంచాయితీల పరిధిలో గిరిజన గ్రామల్లో సంక్రాంతి సంబరాలు గిరిజనులు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గిరిజన సాంప్రదాయం ప్రకారం గ్రామ దేవతలకు పూజలు చేసి, వారు పండించిన కొత్త పంటలతో పులగం అన్నం వంట చేసి పశువులకు పులగం తినిపించారు. మండలంలోని కొంతికి గ్రామంలో సర్పంచ్ రేగం రమేష్ అద్వర్యంలో పండగ చివరి రోజు కావడంతో ముగ్గులు పోటీలు, నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు.

జీ తెలుగులో 'శుభస్య శీఘ్రం' సీరియల్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీ తెలుగు ఛానల్‌లో నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అనే కొత్త సీరియల్‌ను ప్రారంభిస్తున్నట్టు ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని ఆపదల నుండి ఎలా కాపాడుకుందనే ఆసక్తికర కథాంశంతో 'శుభస్య శీఘ్రం' రూపొందిందన్నారు. ఈ నెల 23 నుంచి ప్రసారం అవుతుందన్నారు. 'శుభస్య శీఘ్రం' ప్రారంభంతో 'దేవతలారా దీవించండి' సాయంత్రం 6 గంటలకు, 'రాధమ్మ కూతురు' సాయంత్రం 6:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. 'శుభస్య శీఘ్రం' రాత్రి 7 గంటలకు ప్రసారం కానుందని తెలిపారు.

టిడిపిలో వర్గ పోరు...?

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు నియోజకవర్గ టిడిపిలో సీనియర్లకు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వర్గానికి మధ్య వర్గ పోరు డొల్లతనం మరో మారు బయట పడింది. నియోజకవర్గ పరిధిలోని పార్టీ కార్యక్రమంలో రోజు రోజుకు సీనియర్లకు ప్రాధాన్యత లేకుండా గిడ్డి ఈశ్వరి తనపని తాను చేసుకొంటూ వెళ్తుండడంతో జీర్ణించుకోలేక పోతున్నారు. వర్గ పోరు తారాస్థాయికి చేరుకుందనడానికి బుధవారం స్వర్గీయ నందమూరి తారకరామారావు 27 వ వర్ధంతి సందర్భంగా సామాజిక కార్యక్రమలు మొదలుకొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించు వరకు విభేదాలు చోటు చేసుకుంది. ముందుగా మాజీ ఎమ్మెల్యే వెళ్లి ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వచ్చి వెళ్లిపోయారు అనే విషయాన్ని గ్రహించి కంగు తిని అనంతరం సీనియర్ నేతలు అందరూ కలిసి స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాష్ట్ర బడ్జెట్లో ఉత్తరాంధ్రకు 15 శాతం నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి మాజీ మంత్రి, మాజీ ఎంపీ, ఉత్తరాంధ్ర చర్చ వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ లేఖ రాశారు. 15 శాతం నిధులు 2023 - 24 రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేటాయించాలని కోరుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం (విస్తీర్ణాన్ని బట్టి) నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు 2 వేల కోట్ల నిధులు కేటాయించాలని, ఉత్తరాంధ్రలోని పెండిరగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో 5 వేల కోట్లు కేటాయించాలని కోరుతు న్నామన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ముందున్న కార్యాచరణ, ప్రణాళికలను ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రవేశపెట్టే గవర్నర్, బడ్జెట్ ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించే విధంగా చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర ప్రజల తరుపున విజ్ఞప్తి చేశారు.

చిన్న పిల్లల మరణాలు అరికట్టాలి

విశాలాంధ్ర - అనంతగిరి: నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అనంతగిరి పీహెచ్సీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ పొర్నపాడొర్ గ్రామంలో జెడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు పర్యటించి మృతి చెందిన శిశువు తల్లిదండ్రులు పొట్టంగి రాంబాబు సుమిలను పరామర్శించారు. వారం రోజుల వ్యవధిలో పొర్నపాడొర్ గ్రామంలో ఇద్దరు చిన్నారులు మరణించారని వెంటనే నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, వార్డు మెంబరు లక్ష్మణ్, పాంగి రవిచంద్ర, గ్రామస్తులు నగేష్ కుమార్, ఆశ వర్కర్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నసంతర్పణలో పాల్గొన్న బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గోపాలపట్నం పెట్రోల్ బంక్ కూడలి వద్ద జి.వి.ఎమ్.సి కో-ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు బృందం ప్రముఖ వ్యాపారవేత్త, వైకాపా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ తండ్రి ప్రముఖ పాడిరైతు, విశాఖ కో-ఆపరేటివ్ పాలడైరి అధినేత పెద్దకర్మను ఘనంగా నిర్వహించి, స్థానికులకు ఆయన పేరుతో అన్నసంతర్పణ చేశారు.

రెండు బైకులు ఢీ

విశాలాంధ్ర - దేవీపట్నం: మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్లో వాలమూరు గ్రామం దాటిన తర్వాత ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం ఉదయం పది గంటల సమయంలో జరిగిన ఈ సంఘటనలో తులసిపాకలకు చెందిన అబ్బాయి దొర, కిరణ్ కుమార్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి వాలమూరు దాటిన తర్వాత ఇరువురు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కిరణ్ కుమార్, సుబ్రహ్మణ్యములకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కల్యాణపులోవ సమీపంలో ఇళ్ల స్థలాలు కేటాయింపు

విశాలాంధ్ర - రావికమతం: జీలుగు లో వ ఆదివాసీ కుటుంబాలకు కల్యాణపులోవ జలాశయానికి సమీపంలో ఇంటి నివేశ స్థలాలు కేటాయింపు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టరు నివేదించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జీలుగులోవకు రావాలి. మా సమస్యలు పరిష్కరించాలి అంటూ అక్కడి ఆదివాసీలు మంగళవారం ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తహసిల్దారు మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, అడిషినల్ డీఎంఅండ్ హెచ్ కె వి. జ్యోతి, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ విజయలతో కూడిన అధికారుల బృందం బుధవారం కల్యాణపులోవ పోతురాజుబాబు ఆలయం వద్ద చీమలపాడు సర్పంచి వంజరి గంగరాజు సమక్షంలో జీలుగులోవ ఆదివాసీలు, గిరిజన, ప్రజాసంఘాల ప్రతినిధులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. జీలుగులోవ రిజర్వు ఫారెస్టు ఏరియాలో ఉన్నందున అక్కడ నివశించే ఆరు ఆదివాసీ కుటుంబాల వారికి ప్రత్యామ్నాయంగా కల్యాణపులోవ జలాశయం వద్ద సర్వే నెంబరు 149లో ఒక్కో కుటుంబానికి రెండు సెంటు చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయిస్తామని తహసిల్దారు మహేశ్వరరావు చెప్పారు. సీపీఎం నాయకుడు గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు కొర్రా మహేష్, గోసన్న, ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర -యలమంచిలి రూరల్: పట్టణంలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు కొఠారు సాంబశివరావు, కొఠారు వెంకటేశ్వరావులు తెలిపారు. ధర్మవరం వీధిలో గల అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ తీర్థ మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ వారు ఇద్దరు సిఐలు,08మంది ఎస్సైలు,ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు మొత్తం 90మందిని వరకు ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె గఫూర్ తెలిపారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రానున్న రోజుల్లో టిడిపి రాష్ట్రంలో ఘనవిజయం సాధించి రాష్ట్ర అభివృద్ధిని చేపడుతుందని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆర్కే బీచ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టిడిపి నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ఒక వైబ్రేషన్ అని, పార్టీని స్థాపించి 9 నెలలులోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పశ్చిమ శాసనసభ్యులు పీవీజీర్ నాయుడు (గణబాబు), ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పిలా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్ పట్టాభిరామ్, నాయకులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయం వద్ద నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం పాల్గొని ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు తులసిరావు, సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, ఎంపిటిసి కొమ్మ రమ, బాకూరు సర్పంచ్ వెంకట రమణరాజు, నాయకులు కామేశ్వరరావు, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



యలమంచిలి/రాంబిల్లి: నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ఎంతో తోడ్పాటు అందించారని టీడీపీ నాయకులు కొనియాడారు. బుధవారం ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళు లర్పించారు.



యలమంచిలి మున్సిపాలిటీలో మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు, మాజీ వైస్ ఎంపీపీ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు (శేషు), యలమంచిలి మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ, రాంబిల్లి మండలాధ్యక్షులు వసంతవాడ దిన్ బాబులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పేట బయ్యవరంలో మాజీ వైస్ ఎంపీపీ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు (శేషు) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పట్టణ సెక్రటరీ ఆడారి రమణబాబు, రూరల్ పార్టీ అధ్యక్షులు ఇత్తం శెట్టి రాజు, విజయబాబు, చిరంజీవి, నాగేశ్వ రావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, సర్పంచ్ నాయుడు, పట్టణ ఐటిడిపి పెయ్యిల రామకృష్ణ, గొర్లె బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ బి.శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు నమ్మి రమణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ పాలసంఘం అధ్యక్షులు ఎమ్. బాబూరావు, ఊడి రామకృష్ణ పాల్గొన్నారు.

పెందుర్తి: స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం టీడీపీ నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు. పెందుర్తి కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కరకదేముడు, జీఎంసి 96వ వార్డు అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు, తెలుగు యువత నాయకుడు పీలా జితేంద్ర తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవీఎంసీ 97వ వార్డు టీడీపీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు దంపతులు, పార్టీ జిల్లా కార్యదర్శి అవగడ్డ అప్పలనాయుడు, పార్టీ నాయకులు బుచ్చిబాబు, అప్పలరాజు, రాముడు, వెంకన్న, కిషోర్ తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. 93 వ వార్డులో కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆధ్వర్యంలో, వేపగుంట కూడలిలో 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. గంట్ల దివాకర్, నమ్మి అశోక్, మామిడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. జంగాలపాలెంలో సర్పంచ్ నరసింగరావు ఆధ్వర్యంలో, సబ్బవరం మండల కేంద్రంలో మాజీమంత్రి బండారు సత్యన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు మిడతాన మహాలక్ష్మి నాయుడు, పార్టీ నాయకులు గండి రవికుమార్, భరిణికాన సాయినాదరావు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పద్మనాభం: మండలంలో ఎన్టీఆర్ వర్ధంతిని మండల టీడీపీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహనీయుడు ఎన్టీఆర్ ఎందరో ముఖ్యమంత్రిలకు ఆదర్శవంతుడు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ లక్ష్మి, సీనియర్ నాయకులు కె.ఎర్రి నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కె.సుమంత్, సీనియర్ నాయకులు కెవి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కే.లీలావతి, మాజీ జడ్పిటిసి కె.దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



చింతూరు: మండలంలోని టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లెల వెంకటేశ్వరావు, మాజీ అధ్యక్షులు ఓబిలినేని రామారావు చౌదరి, ఉపాధ్యక్షులు పొదిలి రామారావు, మండల కార్యదర్శి ముత్యాలు శ్రీరామ్ మూర్తి, మండల సభ్యులు వాస శ్రీరామ్ మూర్తిరెడ్డి, మండల సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, మండల యస్ టి సెల్ అధ్యక్షులు తుర్రం చిన్నా ముత్తయ్య, ప్రచార కార్యదర్శి కట్ట శంకర్, మండల యూత్ కార్యదర్శి శీలం తమ్మయ్య, సీనియర్ నాయకులు మడకం వెంకయ్య, యూత్ నాయకులు, కుంజా బాలకృష్ణ, సోయం రవి, మిడియం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



కోటవురట్ల: మండలంలో గల పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి రామారావు వర్ధంతి వేడుకలను బుధవారం తెలుగు తమ్ముళ్ళు ఘనంగా నిర్వహించారు. కైలాసపట్నం తెదేపా గ్రామ అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, ఎంపీటీసీ పీవీ సూర్యరావు, వేచలపు భాస్కరరావు, బాబ్జి, తిరుమలరావు, హరిబాబు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



జీకేవీధి: జీకేవీధి మండలం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి కళ్యాణి, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి మహేష్, మామిడి వెంకటరావు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



నాతవరం: టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని నాతవరం మండల టీడీపీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ కరక సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టి రామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వైబోయిన రమణ, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, వెలగా శ్రీను, అల్లాడ రాము, కొప్పిశెట్టి బుజ్జి, అల్లాడ సన్యాసిరావు, నానేపల్లి రాఘవ తదితరులు పాల్గొన్నారు.



పాయకరావుపేట: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి పాయకరావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, యాళ్ల వరహాల బాబు, బొంది కాశీ విశ్వనాథ్, చింతకాయల రాంబాబు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, కట్టా శ్రీను, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియం కేరి, సురా సుబ్రహ్మణ్యం, చిరుకూరి పేర్రాజు, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.



ఆనందపురం: నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ 27 వర్ధంతిని పురస్కరించుకొని ఆనందపురం మండలం లోడగల వానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లోడగల వెంకటరావు, ఉపసర్పంచ్ కె.శ్రీను, నాయకులు కడగళ్ల నాగరాజు, నమ్మి శ్రీను, లోడగల సన్యాసి పాల్గొన్నారు.



వి.ఆర్. పురం: తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర గా చిర స్మరణీయుడు ఎన్ టి ఆర్ అని టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రం రేకపల్లి జంక్షన్ నందు ఎన్.టి.ఆర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, వాళ్ల వెంకటేశ్వర రెడ్డి, సూర్య ప్రకాష్ రావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి పాయం రామారావు, తెలుగు యువత అధ్యక్షులు బొర్రా నాగేంద్ర, మండల తెలుగు రైతు అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు గొంది చంద్రయ్య, ఉప సర్పంచ్ పాయం లక్ష్మణ్, యూనిట్ ఇన్చార్జి ముత్యాల చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు మొట్టుం సుమన్, ఆర్గనై జింగ్ కార్యదర్శి కారం శిరమయ్య తదితరులు పాల్గొన్నారు



దేవీపట్నం: నందమూరి తారక రామారావు 27 వర్ధంతి వేడుకలు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరి మరిచెట్ల వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మట్ట మెహర్ బాబా, మండల తెలుగు యువత అధ్యక్షుడు లంక హరిబాబు, అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పెనుమొగుల రత్నం, అరకు పార్లమెంట్ వాణిజ్య విభాగం కొత్తపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు కారం పోచమ్మ, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి పాల్గొన్నారు.

మారేడుమిల్లి: వందిరి మామిడి కోట గ్రామంలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గురుకు శేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అప్పాజీ, బషీర్ సన్యాసిరెడ్డి, సువర్ణ కర్ణ కుమార్, రత్నాజీ, ఎంపీటీసీ సువర్ణ రాజు, పుల్లంగి సర్పంచ్ జార్జి బాబు, ప్రణీత్, భూపతి రెడ్డి, వర ప్రసాద్ రెడ్డి, జానకి రెడ్డి, హరి భాస్కర్‌రావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఎటపాక: ప్రజల గుండెల్లోఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండలం నెల్లిపాక గ్రామంలో నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి

పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలోఎటపాక మండల అధ్యక్షుడు పుట్టి రమేష్, అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీను, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, క్లస్టర్ ఇంచార్జ్ మాదినేని రాజేష్, మాజీ జెడ్పిటిసి గోరేటి రవి, దొండముడి రాంబాబు, రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జిగిరి రవితేజ, సీనియర్ నాయకుడు ఏలూరి వెంకన్న , పూరేటి వెంకన్న , నలజాల వెంకటప్పయ్య , నలజాల శ్రీకాంత్ పాల్గొన్నారు.



అనంతగిరి: టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ అప్పారావు, పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు, ప్రధాన కార్యదర్శి ఆనంద్, పార్టీ ఉపాధ్యక్షుడు సమరెడ్డి ధోన్ను, వైస్ సర్పంచ్ గాలి నరేంద్ర, నాయకులు జోగులు, గురువులు, బిడ్డ లక్ష్మణరావు, బింపోలు శివ, రంజిత్, కళరాజు, బిమన్న వెంకటరావు దేముడు పాల్గొన్నారు.

మధురవాడ: నందమూరి తారక రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 5,7వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మలు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యకారమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చీడికాడ: మండల కేంద్రంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పోతల చిన్నంనాయుడు, పోతల రమణమ్మ, ఎంపీటీసీలు బి.కోటి, ముత్యాలనాయుడు, బొబ్బది తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: ఆంధ్రుల ఆరాధ్య దైవం టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా 61వ వార్డు ఆర్కేపురం పెట్రోల్ బంకు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పి వి గణబాబు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు, ఆ వార్డు అధ్యక్షులు, నియోజ కవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు మజ్జి సోమేశ్ పోల్ రెడ్డి, వార్డు ప్రధాన కార్యదర్శి గాదంబోయిన జయశంకర్, జోజ్ బాబు, ఉరుకూటి దేవిడ్, ఉరుకూటి మహేష్, టిడిపి సీనియర్ నాయకులు ఆర్మీ శీను, ఉరుకుటి పైడిరాజు, ఉరుకుటు మురళి, సీనియర్ నాయకులు సరస్వతి శ్రీను, వార్డు మహిళా అధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు.



రంపచోడవరం : స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద తెలుగు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొర్ల సునీత, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మడకం బాపన్న దొర, పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కారం సింహాచలం, పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి దిండి జనార్దన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వై.నిరంజని దేవి, చక్రపాణి, ఎస్.కె చోటు, రామకృష్ణ, అబ్బాయి దొర తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: నటరత్న నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని చింతపల్లిలో బుధవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక పాత బస్టాండ్ కూడలిలో గల ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. మారుమూల పంచాయతీ అంజలి శనివారం లోనూ ఆ పార్టీ నాయకులు పరమేశ్వర రావు నారాయణరావు లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, దేపూరు వెంగళయ్య, పెదిరెడ్ల బేతాళుడు, బాకూరు కృష్ణంరాజు, మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్, మాజీ ఎంపీటీసీ అరడా వీరబాబు సేవ ఈశ్వరమ్మ, దేపూర్ కృష్ణవేణి, శ్రీధర్, రాము, అప్పారావు, మంగు, రామకృష్ణ, సోమేశ్, గణపతి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వి.మాడుగుల: మాడుగుల నియోజకవర్గం మాడుగులలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లెజెంద్రీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, నియో జకవర్గ పరిశీలకులు లొడగల కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి చీడికాడ మండలం మాజీ జెడ్పిటిసి పి.సత్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, మాడుగుల టౌన్ అధ్య క్షుడు రంజిత్ వర్మ, యూనిట్ ఇన్చార్జ్ లెక్కల కాసుబాబు, మజ్జి బాబ్జి, గాదిరాయి సర్పంచ్ జగన్నాథం, మాజీ ఎంపీపీ కొట్నాల త్రినాథ్, అనకాపల్లి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సబ్బవరపు రాము నాయుడు పాల్గొన్నారు.



కూర్మన్నపాలెం: జివిఎంసి 88వ వార్డు లో వెదుల్ల నరవ గ్రామంలో నందమూరి తారక రామారావుకు వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సారిపల్లి పైడిరాజు, బలిరెడ్డి అప్పలరాజు, ఉరుకూటి శ్రీను, రాజన పైడిరాజు, సర్వసుద్ధి శ్రీను బిగ్ బాస్, మాడిన నర్సింగరావు,దిల్లేశ్వరారావు ,అమరపిన్ని వెంకటరమణ, రాపర్తి అప్పారావు, తూరిబిల్లి శ్రీను, శేఖర్, నక్క లక్ష్మణరావు, నక్క రాంబాబు.జోగ సన్యాసి రావు, జొగ నాయుడు, ముమ్మిడివరపు రాము పాల్గొన్నారు.